www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 18 నవంబర్ 2023
5
అన్నమయ్య

రచయితలు, కవులకు సత్కారం

సత్కారం పొందుతున్న రచయితలు, కవులు

ప్రజాశక్తి-పీలేరు
పీలేరు శాఖ గ్రంథాలయంలో కవులు, రచయితలకు ఘన సన్మాన, సత్కారాలు లభించాయి. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు సైనార్ మధుబాల ఆదేశాలతో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్‌ఐసిఆర్ఎస్ శర్మ సూచనల మేరకు శుక్రవారం పీలేరు శాఖ గ్రంథాలయంలో కవి సమ్మేళనాలు, సెమినార్లు ఘనంగా నిర్వహించి రచయితల సందేశాలను విద్యార్థులకు వినిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కవి, రచయిత జలకనూరి మురళీధర్ రాజు, ఇతర కవులు షేక్ షమీమ్, కె.భాస్కర్, సరస్వతి శ్రీరామరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కవితలు, కథలు, పద్యాలు వినిపించారు. చక్కటి సందేశాలతో విద్యార్థులను ఉత్సాహపరిచారు. అనంతరం అతిథులను శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పేదల భూములకు సర్వహక్కులు : కలెక్టర్

భూ హక్కు పత్రాలను అందజేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

ప్రజాశక్తి-రాయచోటి
ఎన్నోసంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని భూములకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిందని, యాజమాన్య హక్కులు కల్పించిందన్లి కలెక్టర్ గిరీష పేర్కొన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఏలూరు జిల్లా నూజివీడులో పేదలకు భూ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో నిషేధిత భూములకు భూహక్కు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా రెవెన్యూ వ్యవస్థలో చారిత్రాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. భూమిలేని పేదలకు భూమిని అందిస్తూ నిషేధిత భూములపై సర్వహక్కులు కల్పించి పేద రైతుల చిరకాల భూ సమస్యలకు పరిష్కారం చూపిందని తెలిపారు. అసైన్డ్ భూములు, ఇనాం భూములు, ఎస్సీ కార్పొరేషన్ భూములు, చుక్కల భూములను 22 ఏ జాబితా నుంచి తొలగించి పేదల భూములకు భూహక్కుపత్రాలు పంపిణీ చేశామని పేర్కొన్నారు. రోజురోజుకు భూముల విలువ పెరుగుతుందే తప్ప భూమి విలువ తగ్గదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. భూములకు సర్వహక్కులు కల్పించడంతో భూములు అమ్ముకొని ఆర్థిక ఇబ్బందులు కొని తెచ్చుకోవద్దన్నారు. భూ కబ్జాలకు తావు లేకుండా ప్రభుత్వం రీ సర్వే కార్యక్రమం ద్వారా రైతు భూమికి ఒకెఎల్‌పిఎం నెంబర్ కేటాయించి మీ భూములకు రక్షణ కల్పించామని పేర్కొన్నారు. జిల్లాలో 90 శాతం వరకు భూ సమస్యలు అధికంగా ఉన్నాయని వీటి పరిష్కారానికి మండల స్థాయిలో జగనన్నకు చెబుతా స్పందన కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజులలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని చెప్పారు. గతంలో శ్మశాన వాటికలు లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారని నేడు జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలలో అడిగిన వారందరికీ బరియల్ గ్రౌండ్ ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు పేదల ముంగిటకు తీసుకురావడం జరుగుతుందని అర్హులందరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఇది పేదలకు సంబంధించిన కార్యక్రమమన్నారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని భూములకు యాజమాన్య హక్కులు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా జరగని విధంగా నిషేధిత భూములకు ప్రభుత్వం చట్టబద్ధత కల్పించడం ఎంతో శుభ పరిణామమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 20,24,709 మంది పేదలకు లబ్ధి చేకూరుస్తూ 35,44,866 ఎకరాలలో పేదలకు భూ పంపిణీ ఆ భూములపై సర్వహక్కులు కల్పించారని పేర్కొన్నారు. దేశంలో మొదటిసారిగా అనేక రకాల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలనే ఉద్దేశంతో వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష కార్యక్రమం ద్వారా ఇప్పటికే రెండు విడతల్లో 4 వేల గ్రామాలలో 42.6 లక్షల ఎకరాలలో రీసర్వే పూర్తి చేసి17.53 లక్షల మంది రైతులకు భూ హక్కు పత్రాలు పంపిణీ చేశామని పేర్కొన్నారు. చట్టబద్ధత కల్పించిన పేదల భూములకు రీసర్వే చేయడం జరిగిందని రీ సర్వే చేసిన భూములు ఎవరు తీసుకునే అవకాశం లేదన్నారు. పేదలు తమ భూములను అమ్మకుండా వ్యవసాయం చేసుకొని అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పిస్తూ రైతు భరోసా కూడా ఇచ్చామన్నారు. భూమి ఉన్న రైతుకు సమాజంలో గౌరవం పెరగడంతోపాటు భూమి విలువ కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. నేడు ఎక్కడ కూడా లంచాలకు తావు లేకుండా ప్రతి పథకం నేరుగా అర్హులందరికీ అందించామని తెలిపారు. ఇలాంటి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లాలో 2100 మంది లబ్ధిదారులకు గాను 3000.84 ఎకరాల నిషేధిత భూములకు సంబంధించి భూ యాజమాన్య హక్కు పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ రంగస్వామి, మండల స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్‌రెడ్డి, తహశీల్దార్ ప్రేమంత్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

భూగర్భ డ్రైయినేజీకి పరిష్కారం చూపాలి : సిపిఎం

ప్రజాశక్తి-రాయచోటి టౌన్
పట్టణంలో భూగర్భ డ్రెయినేజీకి శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎ.రామాంజులు అన్నారు. శుక్రవారం రోడ్‌పై మురుగు నీరు ప్రవహిస్తున్న ప్రాంతాన్ని సిపిఎం బృందం పరిశీలించింది. కల్వర్టు ఎత్తు పెంచాలని చేస్తున్న ఆందోళనకు దుకాణాదారులు, వాహనదారులు స్వచ్ఛందంగా మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి బస్టాండ్ నుండి గాలివీడు రోడ్ మార్గాన న్యూ రాజేశ్వరి కేఫ్ ఎదుట ఉన్న కెనాల్ మురుగు నీటితో నిండి నిత్యం రోడ్డుపై ప్రవహిస్తూ ప్రజానీకంతో పాటు వాహనదారులు, దుకాణదారులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ కెనాల్‌కు మరమ్మతులు చేపట్టి శాశ్వతమైన పరిష్కారం చూపే విధంగా కమిషనర్ వైఖరిలో మార్పు రాలేదని పేర్కొన్నారు. అండర్ డ్రెయినేజీని ఊరి బయట ప్రజలకు వసరం లేని చోట కాంట్రాక్టర్ల కాసులకోసం వేశారని, నాలుగేళ్లుగా నిత్యం జనరద్దీతో బస్టాండ్, హోటళ్లు, ఆసుపత్రులు సముదాయంలో ఉన్న చోట అండర్ డ్రెయినేజీ నిర్మించలేదన్నారు. మున్సిపల్ కమిషనర్ తీవ్ర నిర్లక్ష్యం కారణంగానే నెలలో నాలుగు నుండి ఆరు సార్లు డ్రైనేజీ దాటి రోడ్‌పై ప్రవహిస్తోందన్నారు. బురద రోడ్‌పైన ఉన్నప్పుడు బైక్ స్కిడ్ అయి గాయాలపాలైనా మున్సిపల్ సిబ్బందిలో కదలిక లేదన్నారు. పట్టణంలోని సుబ్బారెడ్డివీధిలో కుల్లాయి నీరు తీవ్ర దుర్వాసన రావడం వెనుక నీటి శుద్ధి కేంద్రాల పైప్‌లైన్లలో వాటర్ బెడ్‌లు మార్చకపోడమేనన్నారు. కలుషిత నీటి వినియోగంతో ప్రజలు వాంతులు విరేచనాలతో ఆసుపత్రుల పాలవడానికి కమిషనర్ నిత్య పర్యవేక్షణ ప్రధాన తప్పిదమన్నారు. మున్సిపల్ సిబ్బంది తీరు మార్చుకుని ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు ఆందోళనా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు మాధవయ్య, దుకాణ, వాహనదారులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు, స్థానికులు

శ్రీనివాసులు దంపతులను సన్మానిస్తున్న నాయకులు

అంబేద్కర్ ఆశయాలతో ముందుకు సాగుదాం

ప్రజాశక్తి-పీలేరు
అంబేద్కర్ ఆశయాలతో ముందుకు సాగుదామని ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సేవా సంఘం రాష్ట్ర అధ్యకులు పులి శ్రీనివాసులు అన్నారు. సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన పులి శ్రీనివాసులును ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం పీలేరులో ఘనంగా సన్మానించి, సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనలో భాగమైన "పే బాక్ టు సొసైటీ" అనే నినాదంతో ముందుకు వెళుతున్నారన్నారు. గిరిజన యానాదుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ, అంబేద్కర్ ఆశయాలను ఆచరిస్తూ, తన సంపాదనలో ప్రతి నెలా తన యానాది జాతి కోసం ఖర్చు చేస్తూ వచ్చారని తెలిపారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న పులి శ్రీనివాసులు మున్ముందు మరెన్నో ఉన్నత పదవులు అలంకరిస్తూ గిరిజన యానాది బతుకుల్లో వెలుగులు నింపేలా చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కో-కన్వీనర్, విసికె పార్టీ నాయకులు పాలకుంట శ్రీనివాసులు, గిరిజన రాష్ట్ర సమైక్య పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు కిల్లా విజయ్ కుమార్, కార్పెంటర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పిఎస్ కుమారాచారి, పీలేరు మండల కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మహేష్, పీలేరు ముస్లిం జేఏసి నాయకులు షేక్ అమీరుల్లా, దారుస్సలాం వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు షేక్ బోదేషా, బాస్ జిల్లా నాయకులు ముల్లంగి కృష్ణయ్య, మండల నాయకులు శివ కుమార్, మాల మహానాడు సీనియర్ నాయకులు రామాపురపు ద్వారక, మండల ప్రచార కార్యదర్శి దప్పేపల్లి అనంద్, కార్యవర్గ సభ్యులు గుండ్లురూ నాగేంద్ర బాబు, జాతీయ అంబేద్కర్ సేవా సంఘం జిల్లా అధికార ప్రతినిధి మచ్చ రెడ్డయ్య, జిల్లా వ్యవసాయ అధ్యక్షులు దప్పేపల్లి సురేంద్ర పాల్గొన్నారు.

నవజాత శిశు సంరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-పీలేరు : నవజాత శిశువుల జీవిత కాలాన్ని, ఆరోగ్యాన్ని పెంచే దిశగా ప్రతి తల్లికీ, కుటుంబ సభ్యులకు సంపూర? అవగాహన అవసరమని డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారంపట్టణంలోని నల్లగుట్ట అంగన్వాడీ కేంద్రంలో జాతీయ నవ జాతి శిశు వారోత్సవ కార్యక్రమంలో భాగంగా తల్లులకు శిశు సంరక్షణపై డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ తమ బృందంతో కలిసి అవగాహన కల్పించారు. ఈ నెల15 నుండి 21వ తేదీ వరకు సచివాలయం క్రమంలో గుర్తించిన 0-28 రోజుల శిశువులకు స్థానిక ఆరోగ్య సిబ్బంది సలహాలు సూచనతో పాటు లోపాల్ని గుర్తిస్తారని చెప్పారు. శిశువులకు పుట్టుకతో అనారోగ్య సమస్యలున్నాయా అని గుర్తించడానికి పరీక్షించారు. బొడ్డు తాడు విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యక్తిగత శుభ్రత, చేతుల శుభ్రత గురించి వివరించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, పర్యవేక్షకులు కుసుమ, ఎఎన్ఎం జయకుమారి, సిహెచ్ఒ అయేష, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన పార్లమెంట్ కార్యాలయ అధికారులు

ప్రజాశక్తి-రాయచోటి: భారత్ దర్శన్‌లో భాగంగా భారతదేశ పార్లమెంట్ కార్యాలయ సహాయ సెక్షన్ అధికారులు కలెక్టర్ గిరీషను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. శిక్షణలో ఉన్న సహాయ సెక్షన్ అధికారులు ఇందిరా దుబే, ప్రకాష్, మనోజ్ కుమార్ జిల్లాను భారత్ దర్శన్‌లో భాగంగా సందర్శించారు. ఈనెల 14 తేదీ నుంచి 17 వరకు వారు జిల్లాలో పలు ప్రాంతాలను సందర్శించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలుపై లబ్ధిదారులతో మాట్లాడి లబ్ధిదారుల అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తో వారు మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు లబ్ధిదారులకు అందుతున్నాయని, లబ్ధిదారులందరూ సంతృప్తికరంగా ఉన్నారని కలెక్టర్‌కు తెలియజేశారు.

శ్రీభారతి డిగ్రీ కళాశాల విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-పీలేరు: తమ కళాశాల విద్యార్థిని మహిళల కబడ్డీ జట్టుకు ఎంపికై తన ప్రతిభను చాటుకుందని శ్రీభారతి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ జి.పుల్లారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ డిగ్రీ ద్వితీయ సంవత్సరం బిఎస్‌సి ఎంపిసిఎస్ విద్యార్థిని ఎస్.అనిత శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం మహిళా విభాగం కబడ్డీ జట్టుకు ఎంపిక చేశారన్నారు. ఈ నెల 22న తమిళనాడులోని కరైకుడి, అలగప్ప యూనివర్సిటీలో జరగబోవు దక్షిణ వలయ అంతర్ విశ్వవిద్యాలయ మహిళా టోర్నమెంట్లో అనిత పాల్గోనున్నట్లు చెప్పారు. విద్యార్థినిని అధ్యాపకులు అభినందించారు.

రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

- జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న సుకుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి
రబీ సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన సందర్భంగా రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని స్పందన హాల్లో సుకుమార్‌రెడ్డి అధ్యక్షతన జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుకుమార్‌రెడ్డి మాట్లాడుతూ రబీలో తీవ్ర వర్షాభావం ఏర్పడిందన్నారు. వర్షాభావ కారణంచేత రైతులు వేరుశనగ, వరి సాగు చేయలేక పోయినందున వాటి ప్రత్యామ్నాయంగా పెసలు, అలసందలు, పొద్దుతిరుగుడు వంటి పంటలు సాగు చేయాలన్నారు. వేరుశనగ పంట డిసెంబర్ 30వ తేదీ వరకు విత్తుకునే అవకాశం ఉందని కెవికె శాస్త్రవేత్త తెలిపారు. రైతు భరోసా కేంద్రాలలో ఎరువు నిల్వలు పుష్కలంగా ఉన్నాయని వ్యవసాయ అధికారులు వాటిని రైతులకు సక్రమంగా అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో యూరియా, డిఎపి, పొటాషియం, సూపర్ ఫాస్పేట్ కలిపి 15483 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎరువుల కొరత ఎక్కడా లేదని తెలిపారు. జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ మాట్లాడుతూ జిల్లాలోని వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులందరూ వ్యవసాయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. 2023-24 రబీ సీజన్లో వ్యవసాయ ప్రణాళికను పక్కాగా అమలు చేసి రబీ సీజన్‌కి సంబంధించి విత్తనాలు, ఎరువుల సరఫరాలో సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఆర్బికేల ద్వారా రైతులకు కావాల్సిన సూచనలు సలహాలను ఎప్పటికప్పుడు అందించి జిల్లాలో వ్యవసాయం మరింత అభివృద్ధి చెందే విధంగా చూడాలన్నారు. ఈ సందరరేగా రైతు భరోసా కేంద్రాలలో ఎరువుల లభ్యత తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ అధికారులతో సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. రైతుల కోసం సలహా మండలి సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చిన అంశాలన్ని క్షుణ్ణంగా పరిశీలించి వచ్చే సమావేశానికికల్లా పరిష్కరించాలని, అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి చంద్రనాయక్, జిల్లా వ్యవసాయ సలహా మండలి కమిటీ సభ్యులు బోధషావలి, రవిరాజు, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వర్ రెడ్డి, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

క్లాప్ డ్రైవర్లకు వేతనాలు చెల్లించాలి

- సిఐటియు వైఎస్‌ఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్
ఐదు నెలలుగా నిలబడిపోయిన క్లాప్ డ్రైవర్ల వేతనాలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సిఐటియు వైఎస్ఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని శ్రామిక కార్యాలయంలో క్లాప్ జెఎసి ఆధ్వర్యంలో ఎసిఎల్ పద్మావతికి క్లాప్ డ్రైవర్ల సమస్యలు వివరించి వారికి త్వరితగతిన న్యాయం చేయాలని కోరారు. అనంతరం క్లాప్ జెఎసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ రాయచోటి, ప్రొద్దుటూరు మండలాలలో క్లాప్ డ్రైవర్లకు ఐదు నెలల నుంచి వేతనాలు నిలబెట్టారని పేర్కొన్నారు. ఇఎస్ఐ, పిఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. జిఒ నెంబర్ 7 ప్రకారం డ్రైవర్లకు రూ.7500 వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 13వ తేదీ లోపల సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. లేనిపక్షంలో డిసెంబరు 13న జెఎసి సమావేశం నిర్వహించి భవిష్యత్తు భవిష్యత్తు కార్యాచరణ నిర్ణయించి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, మున్సిపల్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు చంటి, ప్రొద్దుటూరు మున్సిపల్ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ గోవిందరెడ్డి, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

ఎసిఎల్‌తో చర్చిస్తున్న సిఐటియు నాయకులు

ఎస్‌సి, ఎస్‌టి కేసులను సత్వరమే పరిష్కరించాలి

- నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశంలో కలెక్టర్ గిరీష

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష, చిత్రంలో ఎమ్మెల్యే, ఎస్‌పి

ప్రజాశక్తి-రాయచోటి
జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ గిరీష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా నిఘా, పర్యవేక్షణ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్, రెవెన్యూ, ప్రాసిక్యూషన్ విభాగాలు సమన్వయంతో పనిచేసి ఎస్సీ, ఎస్టీ వర్గాలపై నమోదైన కేసుల్లో జాప్యాన్ని నివారించి సత్వర న్యాయం అందించాలన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారంలో భాగంగా సంఘటనలు జరిగిన వెంటనే పోలీసులు కేసు పెట్టి ఎఫ్ఐఆర్ నమోదు చేస్తున్నారని ఎఫ్ఐఆర్ కాగానే బాధితులకు పరిహారం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. చాలా వరకు శిక్ష పడే కేసులు అనుకున్నంత సాధించలేక పోతున్నారని తెలిపారు. కేసు పెట్టినవారు వాటిని వాపసు తీసుకోవడం ప్రధాన కారణమన్నారు. ఏదేమైనా జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సత్వరం పరిష్కరిం చేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు ఎక్కడ అన్యాయం జరిగినా అధికారుల దృష్టికి తీసుకురావాలని డివిఎంసి కమిటీ సభ్యులకు సూచించారు. ఈ ఏడాది జూలై 1 నుంచి అక్టోబర్ 31 వరకు జిల్లాలో 28 కేసులు నమోదు కాగా ఇందులో మూడు ఫాల్స్ కేసులు, నాలుగు కేసులు పబ్లిక్ ట్రైల్స్ లో ఉన్నాయని, మిగిలినవి విచారణ దశలో ఉన్నట్లు తెలిపారు. అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వరం న్యాయం జరిగేలా పోలీసులతోపాటు సంబంధిత శాఖల అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. కేసులలో ఎప్పటి కప్పుడు ఛార్జిషీట్ దాఖలు చేయడంతో పాటు నిర్ణీత సమయంలోగా కేసులను పూర్తిచేయాలని పేర్కొ న్నారు. బాధితులకు ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం సకాలంలో అందేలా చూడాలన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాల సమాచారాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అణగారిన వర్గాలలో జరుగుతున్న అన్యాయాలపై రాజ్యాంగ విలువలు, హక్కులను కాపా డేందుకు కమిటీ సభ్యులు కృషి చేయాలని కోరారు. సమాజంలో ఏమి జరుగుతోంది ఎటువంటి అంశాలపై క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలి, కేసుల పరిస్థితి తదితరాలపై కూడా కమిటీ సభ్యులు గ్రామాలలో అవగాహన కార్య క్రమాలు నిర్వహించాలని కోరారు. ఎస్‌పి బి.కృష్ణారావు మాట్లాడుతూ జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి ఎలాంటి పక్ష పాతం, జాప్యం లేకుండా విచారణ చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశామన్నారు. కేసులకు సంబంధించిన ఎలాంటి సమాచారం అయినా తమ దృష్టికి తీసుకురావాలని సభ్యులను కోరారు. సమావేశంలో రాయచోటి, మదనపల్లి, రాజంపేట ఆర్‌డిఒలు రంగస్వామి, మురళి, రామకృష్ణారెడ్డి, డిఎస్‌పిలు మహబూబ్ బాషా, కేశప్ప, వివన్ కె.చైతన్య, ఎస్సీ, ఎస్టీ సెల్ డిఎస్‌పి సుధాకర్, సాంఘిక సంక్షేమ శాఖ, సాధికారికత జిల్లా అధికారి జాకీర్ హుస్సేన్, జిల్లా ఎస్టీ సంక్షేమ అధికారి అబ్సలోమ్, జిల్లా నిఘా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కెకె రెడ్డి సేవలు ప్రశంసనీయం: 'ఆకేపాటి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్
మండల కేంద్రంలోని పెద్ద కారంపల్లి గ్రామపంచాయతీకి ప్రవాస భారతీయుడు కృష్ణకుమార్‌రెడ్డి చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆకేపాటి అమర్ నాథరెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి కొనియాడారు. శుక్రవారం పెద్దకారంపల్లిలో మన్నూరు రామలక్ష్మమ్మ, నారాయణరెడ్డి ఫౌం డేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన సీతారామ లక్ష్మణ ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగాగా వారు మాట్లాడుతూ జన్మనిచ్చిన సొంతూరి రుణం తీర్చుకునేందుకు కెకె రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు వెలకట్టలేనివన్నారు. తల్లిదండ్రుల పేరుతో ఫౌండేషన్ నిర్మించి ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. మంగళ వాయిద్యాలతో, వేదమంత్రాలతో ఘనంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కన్నుల పండుగగా సీతారామ కళ్యాణ మహెూత్సవాన్ని నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చివరగా పురవీధుల్లో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరబల్లి ఎంపిపి రాజేంద్రనాథ్‌రెడ్డి, రాజంపేట వైసిపి నాయకులు విజయ సాగర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి, ఏఐటిఎస్ వైస్ ఛైర్మన్ చొప్ప ఎల్లారెడ్డి, ఎంపిటిసి వరదరాజు, కెకె రెడ్డి సన్నిహితుడు బాలాజీ, వెంకట సుబ్బారెడ్డి, శుభోధ్‌రెడ్డి, శివరామిరెడ్డి, శోభ, గీతాంజలి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నూతన ఆలయాలకు భూమిపూజ : పెద్దకారంపల్లిలో దుర్గాపూర్ కాలనీ, కొండారెడ్డి ఎస్టీ కాలనీ, చర్ల అరుంధతి వాడ, బైరాజుపల్లి అరుంధతివాడ కాలనీలలో నూతన ఆలయాలకు ప్రవాస భారతీయుడు కెకె రెడ్డి ఘనంగా భూమిపూజ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నూతన ఆలయాలతో పాటు తమ ట్రస్టు ద్వారా రానున్న రోజుల్లో మరెన్నో కార్యక్రమాలు నిర్వహిస్తామని కేకే రెడ్డి తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులకు సామాజక సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

యువ ఓటర్లపై దృష్టి సారించండి : గిరీష

ప్రజాశక్తి-రాయచోటి
అధికారులు, 18 నుంచి 19 సంవత్సరాల ఓటర్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ గిరీష అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఆయన ముసాయిదా ఓటర్ల జాబితా, ఫార్మ్ 6, 7, 8, ఇపి రేషియో, స్త్రీ, పురుషుల నిష్పత్తి, 18 సంవత్సరాల ఓటర్లు, ఓటర్ల జాబితా ప్రొఫైల్, తదితర అంశాలపై ఆర్‌డిఒలు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తిస్థాయిలో ఓటర్ల జాబితా తయారీ చాలా ముఖ్యమైన పని అని, ఎక్కువ సమయం దీనికే కేటాయించాలని తహశీల్దార్లను ఆదేశించారు. ఫార్మ్ 6, 7, 8 దరఖాస్తులకు సంబంధించి 30 రోజుల పైబడి ఏ దరఖాస్తు పెండింగ్లో ఉండరాదని ఆదేశించారు. ఇఆర్‌ఒల లాగిన్‌లో ఏవైనా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు. ఈపి రేషియో గురించి మాట్లాడుతూ ఈపీ రేషియోలో ఎటువంటి తప్పులు దొర్లకుండా ఉండాలని, స్త్రీ-పురుష నిష్పత్తిలో తప్పులు దొర్లకుండా ఉండేలా చూసుకోవాలన్నారు. 18 ఏళ్లు నిండిన ఓటర్ల జాబితా తయారీ చాలా ముఖ్యమైనదని దీని మీద దృష్టి పెట్టాలని ఆదేశించారు. 18 ఏళ్లు నిండిన ఓటర్లకు సంబంధించి ఒకసారి తిరస్కరించబడిన దరఖాస్తును తప్పులు సవరించుకొని మళ్లీ దరఖాస్తు చేసుకునే విధంగా అవకాశం ఇవ్వాలన్నారు. ఓటర్ల జాబితా ప్రొఫైల్ గురించి సమీక్షిస్తూ 20 నుంచి 29 సంవత్సరాల వయసు వారు 20 శాతం ఉండేలా, 18 నుంచి 19 ఏళ్ల వయసు వారు 3 శాతం ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో రాయచోటి, రాజంపేట, మదనపల్లి ఆర్‌డిఒ రంగస్వామి, రామకృష్ణారెడ్డి, మురళి, ఎస్‌డిసి శ్రీలేఖ పాల్గొన్నారు.

అన్ని పాఠశాలల్లో స్కౌట్ యూనిట్ తప్పనిసరి

ప్రజాశక్తి-రాయచోటి :ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఏపీ మోడల్ స్కూల్‌లతోపాటు ప్రయి వేట్, ఎయిడెడ్, కస్తూరిబా, ట్రైబల్, సోషల్, బిసి వెల్ఫేర్ అన్ని ఉన్నత పాఠశా లలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్‌ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక డైట్ విద్యా కేంద్రంలో ప్రధానోపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణా కార్య క్రమంలో ఆయన మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ను తప్పనిసరి చేస్తూ పాఠశాల విద్యాశాఖ కమిషనర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. కావున అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్, స్పెషల్ ఆఫీసర్స్ స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ఏర్పాటుకై తమ పాఠశాల తరపున రూ.381 చెల్లించి ఈ నెల30వ తేదీ లోపల రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అబ్జర్వర్ డేవిడ్, ట్రైనింగ్ ఇంచార్జ్ రెడ్డయ్య, ఎంఇఒలు బాలాజీ, ఆంజనేయులు నాయుడు, రిసోర్స్ పర్సన్ మధురవాణి, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర్, స్కౌట్ మాస్టర్ ఖాదర్‌బాషా పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నరసింహారెడ్డి

విరాళం అందజేస్తున్న శ్రీనివాసరాజు

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మండల పరిధిలోని భువనగిరిపల్లెకు సమీపంలోని అయ్యప్పస్వామి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదానం కార్యక్రమానికి డిఆర్‌డిఎ మాజీ రాష్ట్ర అధికారి యల్లటూరు శ్రీనివాసరాజు తన తండ్రి యల్లటూరు వెంకట రాజు జ్ఞాపకార్థం శుక్రవారం రూ.50 వేలు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప భక్తులకు తన వంతు సహాయం అందించడం తనకు వచ్చిన గొప్ప అవకాశంగా భావిస్తున్నానని అన్నారు. కార్య క్రమంలో ఆయనతోపాటు జనసేన నాయకులు శింగంశెట్టి నరేంద్ర, కడిమెల్ల శ్రీనివాసరాజు, యల్లటూరు శివరామరాజు, ఆకుల చలపతి, నాసర్ ఖాన్, పత్తి నారాయణ, సలీం, అఫ్రోజ్, ఆలయకమిటీ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఇటీవల విద్యుదాఘాతంతో మృతి చెందినమున్సిపల్ కార్మికుడు శ్రీను కుటుంబానికి డిఆర్‌డిఎ మాజీ రాష్ట్ర అధికారి యల్లటూరు శ్రీనివాసరాజు శుక్రవారం రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి అండగా నిలబడి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సింగంశెట్టి నరేంద్ర పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు సకాలంలో అందాలి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో సచివాలయ ఉద్యోగుల పాత్ర కీలకమైందని కమీషనర్ పి.ఆర్.మనోహర్ పేర్కొన్నారు. శుక్రవారం నగర పంచాయతీ కార్యాలయంలో అన్ని సచివాలయం సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను ప్రజ లకు మరింత చేరువ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం వార్డు, గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకు వచ్చిందన్నారు. సచివాలయాలకు వచ్చే ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. ప్రతి సచివాలయంలో జగనన్న సంక్షేమ పథకాల డిస్ ప్లేయింగ్ బోర్డ్, కులగణన సర్వే, విక్షిత్ భారత యాత్ర, ఆడుదాం ఆంధ్ర పథకాల అమలుపై సచివాలయాల సిబ్బందికి సూచనలు, సలహాలు అందించారు. సంక్షేమ పథకాలతో పాటు, ప్రజలకు అవస రమైన ధ్రువపత్రాలను సకాలంలో అందించి సచివాలయాల ఆవశ్యకతను తెలపాలన్నారు. కార్యక్రమంలో సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ స్థాయి మేధావులుగా ఎదగాలి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

విద్యార్థులు ప్రపంచస్థాయి మేధావులుగా ఎదగాలని అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాల కార్యదర్శి చొప్పా గంగిరెడ్డి తెలిపారు. అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో రెండురోజుల జాతీయస్థాయి సదస్సులో భాగంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ముఖ్య అతిథులు, అధ్యాపకులు, విద్యార్థుల నడుమ మొదటిరోజు శుక్రవారం జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలు విజ్ఞాన కేంద్రాలని, విద్యార్థులు కళాశాల స్థాయి నుంచి ప్రపంచ మేధావులుగా ఎదిగి రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ డాక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ రెండు రోజుల సదస్సులో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన మేధావుల బోధనలు, పత్ర ప్రదర్శనలు, ఔషధ రంగంలో శాస్త్రీయ ప్రదర్శనలు తిలకించి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎపిఐటి బ్రాంచ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ ఈ సదస్సు ద్వారా వందకు పైగా ఫార్మసీ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. పాండిచ్చేరి మదర్‌థెరిస్సా ఫార్మసీ కళాశాల పరిశోధనా కేంద్రం ప్రిన్సిపల్ వి.గోపాల్ మాట్లాడుతూ ఔషధ మొక్కల ప్రాముఖ్యతను తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, కోశాధికారి అభిషేక్ రెడ్డి, చైర్మన్ రామచంద్రారెడ్డి, బెంగళూరు ఫార్మసీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎస్.రామచంద్ర, జంతు శాస్త్రం విభాగం అధ్యాపకులు డాక్టర్ ఎన్.వి.రామిరెడ్డి, అన్నమాచార్య ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.స్వర్ణలత, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.ఎం.వి. నారాయణ, సదస్సు సమన్వయకర్త డాక్టర్ పి.అనిత, సహ సమన్వయకర్తలు గిరీష్‌కుమార్, మధు, అధ్యాపకులు డాక్టర్ సమతానాయుడు, వివిధ రాష్ట్రాల నుంచి ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆస్పత్రిని ప్రారంభిస్తున్న కొరముట్ల శ్రీనివాసులు, వైసిపి నాయకులు

మెరుగైన వైద్య సేవలందించండి :'కొరముట్ల'

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని విద్యే రోడ్డులో వైకెపి సర్పంచ్ మల్లెం ఈశ్వరయ్య సోదరుడు డాక్టర్ మల్లెం బాబురావుచే నూతనంగా ఏర్పాటు చేసిన సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొరముట్ల మాట్లాడుతూ గతంలో మెరుగైన వైద్యం కోసం తిరుపతికి వెళ్ళాల్సి వచ్చేదని ప్రస్తుతం రైల్వే కోడూరులోనే మెరుగైన వైద్య సేవలు ప్రయివేట్ ఆస్పత్రులు ద్వారా అందుబాటులోకి రావడం సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో ఓబులవారిపల్లి మండల కన్వీనర్ సాయికిశోర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముస్తాక్ హేమనేరెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిడి నాగేంద్రయాదవ్, చిట్వేలి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి, ముక్కా మధుసూదన్‌రెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, ఆర్యా మెడికల్ ఎండి సుధాకర్ యాదవ్, మండల కో-ఆప్షన్ మెంబర్ మౌలానా పాల్గొన్నారు.

మాజీ ఎంపిపిని పరామర్శించిన 'చమర్తి'

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

మండల పరిధిలోని చింతరాజపల్లె గ్రామంలో ఒంటిమిట్ట మాజీ ఎంపిపి లక్ష్మీనారాయణ యాదవ్ తల్లి మాజీ సర్పంచ్ బొడ్డే కదిరమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. శుక్రవారం రాజంపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్‌రాజు కదిరమ్మ దశదినకర్మ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట మాజీ కల్లుగీత కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కొమర వెంకటనరసయ్య, సిద్ధవటం మాజీ జెడ్‌పిటిసి వెంకయ్య యాదవ్, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొప్పూరు సుబ్రహ్మణ్యం నాయుడు, సీనియర్ నాయకులు రాజా నాయుడు, మండల బిసినాయకులు గాలి సుబ్బయ్య, తెలుగుయువత నియోజకవర్గ అధ్యక్షులు మునగాటి వెంకట రమణ, బి.వి.రమణ, శరత్‌రెడ్డి, జి.వి సుబ్బరాజు, నాగేంద్ర తులసి, వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న చమర్తి జగన్మోహన్‌రాజు

జగన్ మళ్లీ సిఎం కాలేడు :'నల్లారి'

ప్రజాశక్తి-కలకడ

వైసిపి ప్రభుత్వ పాలనపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని వైఎస్.జగన్‌మో హన్‌రెడ్డి మరల ముఖ్యమంత్రి అయ్యే ప్రసక్తేలేదని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రం కలకడలో నిర్వహించిన టిడిపి కార్య కర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కలకడ పట్టణ టిడిపి శ్రేణులు, నాయకులు కార్యకర్తలు, గ్రామ అధ్యక్షులు,భూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్‌ఛార్జిలతో ఓటర్ లిస్ట్ ముసాయిదా గురించి వివరించారు. వలంటీర్ల చేత ఆధార్ కార్డులు సేకరించి వేలి ముద్రలు పెట్టిస్తూ మసిపూసి మారేడు కాయచేయడం, ప్రజలకు మభ్య పెట్టడం చూస్తుంటే జగన్ పిచ్చి తారాస్థాయికి చేరిందన్నారు. టిడిపి ప్రవేశపెట్టిన బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీతో ప్రజల్లోకి వెళ్లి టిడిపి మిని మేనిఫెస్టోను ప్రజలకు వివరించాలని చెప్పారు. రాష్ట్ర ప్రజలు జగన్ పాలనతో విసిగిపోయి ఉన్నారని టిడిపికి పట్టం కట్టేం దుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రజాసంక్షేమాన్ని గాలికొదిలేసి టిడిపి నాయకులు కార్యక ర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారని ఘాటుగా విమ ర్శిం చారు. కార్యక్రమంలో మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **కలికిరి :** భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాన్ని ప్రజలు దగ్గరికి తీసుకెళ్లే బాధ్యత నాయకులు, కార్యకర్తలదేనని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి సూచించారు. నాగిరెడ్డిపల్లి లోని ఆయన స్వగృహంలో క్లస్టర్, బూతు లెవెల్ సభ్యులు నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్‌ల వారి ఓట్లను పరిశీలించాలని ఎలాంటి అవకతవకలో ఉన్న వెంటనే సంబంధిత అధికారులకు తెలిపి పారదర్శకంగా ఓటరు లిస్టు ఉండే విధంగా చూస్తే చూడాలని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నిజాముద్దీన్, కనిగిరి మేజర్ పంచాయతీ సర్పంచ్ ప్రతాప్ కుమార్ రెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి

బస్సు షెల్టర్ లేక అవస్థలు

ఆర్‌టిసి బస్సులు నిలిచే స్థలం

ప్రజాశక్తి-వీరబల్లి

దేశవ్యాప్తంగా మామిడి వ్యాపార రంగంలో ప్రసిద్ధి చెందిన ప్రాంతమైన వీరబల్లిలో వేచి ఉండేందుకు బస్సుషెల్టర్ లేక ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు. వీరబల్లికి పలు ప్రాంతాల నుంచి వ్యవసాయపరంగా, విద్యాపరంగా, వ్యాపార పరంగా, నిత్యం రాకపోకలు సాగిస్తూనే ఉంటారని అన్నారు. బస్‌షెల్టర్, మరుగుదొడ్లు లేక ఎక్కడ కూర్చోవాలో అర్థం కాక, పక్కన ఉన్న దుకాణాలో కూర్చుంటున్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రయాణీకులతో నిత్యం కిటకిటలాడుతోంది. మండు టెండల్లోనే బస్సు కోసం వేచి ఉండాల్సి వస్తోందని, వర్షం వస్తే ఎక్కడుకు వెళ్లాలో అర్థం కావడం లేదని ప్రయాణీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలతో వచ్చే కుటుంబాలు, మరిన్నీ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రోజు వందలాది పయాణికులు రాకపోకలు సాగించే మండలంలో ఒక్క బస్ షెల్టర్ లేకపోవడం దారుణమని పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు, స్పందించి జన సందోహం ఎక్కువ ఉన్న ప్రాంతంలో ప్రయాణీకులకు సౌకర్యవంతంగా బస్సుసెల్టర్, మరుగుదొడ్లు నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలి :'గడికోట'

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

విద్యార్థులు పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం పట్టణంలోని డైట్‌లో జరిగిన 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉషారాణి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషాలతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరినో ఉన్నతులుగా తీర్చిదిద్దే సరస్వతీ నిలయాలు గ్రంథాలయాలన్నారు.ఇక్కడ విజ్ఞానాన్ని పెంపొందింపజేసుకుని ఉన్నత శిఖరాలకు చేరిన వారెందరో ఉన్నారని, కంప్యూటర్ యుగంలో కూడా పుస్తక పఠనంపై యువత మొగ్గు చూపుతున్నారన్నారు. ఇంటర్నేట్ అందుబాటులోకి వచ్చిన తరువాత ఏ విషయమైన నెట్‌లో సెర్చ్ చేస్తే సమాచారం సులువుగా దొరుకుతుందని, కానీ పుస్తక పఠనంతో విజ్ఞానం, సంతృప్తి కలుగుతుందన్నారు. గత పాలకులు, బ్రిటీషర్లు సైతం రాయచోటిలో పెద్దకట్టడాలను,భవనాలను నిర్మించలేదన్నారు.ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్, స్టేడియం, నగర వనం, శిల్పారామం తదితర అభివృద్ధి నిర్మాణాలకు సుమారు 300 ఎకరాల ప్రభుత్వ భూములను కేటాయించడం జరిగిందన్నారు. రూ 10 లక్షల మున్సిపల్ నిధులతో డైట్ లోని చారిత్రాత్మక భవన ఆధునీకరణ చేపడతామన్నారు. గ్రంథాలయ వ్యవస్థను ప్రభుత్వం బలోపేతం చేస్తోందన్నారు. ప్రభుత్వం డిజిటల్ లైబ్రరీలును ఏర్పాటు చేస్తోందని, లైబ్రరీల అభివృద్ధికి సహ కారం అందిస్తామన్నారు. కార్యక్రమం లో పిఆర్‌టియు రాష్ట్ర క్రమశిక్షణ అధ్యక్షుడు శ్రీనివాసరాజు, వాల్మీకి సంఘ జిల్లాఅధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, డైట్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ అజయ్‌బాబు, సంబేపల్లె ప్రధానోపా ధ్యాయుడు మడితాటి నరసింహ రెడ్డి, గ్రంథాలయ అధికారులు పాల్గొన్నారు. **కలికిరి:** గ్రంథాలయాలు అక్షరాలకు పుట్టినిల్లని ప్రముఖ కవి, ఎస్‌వియు పాలకమండలి విశ్రాంత సభ్యులు వేంపల్లి అబ్దుల్‌ఖాదర్ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ సంస్థ అధ్యక్షురాలు నయనారు మధుబాల అదేశాలమేరకు గ్రంథాలయ అధికారి విజయకుమార్ అధ్యక్షతన కవి సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేంపల్లి అబ్దుల్ ఖాదర్, మురళీధర్‌రాజు హాజరై వారి కవిత లతో అందరిని ఆకట్టుకున్నారు. తరువాత గ్రంథాలయ అధికారి వారిని దుశ్శాలువలతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లాపరిషత్ బాలికల పాఠశాల విద్యార్థులు, తెలుగు ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండల పరిధిలోని విద్యార్థులకు గ్రంథాలయాల గురించి కవిసమ్మేళనాలు, సెమినార్లు, రచయితల సందేశాల గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు వరదారెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఉపా ధ్యాయుడు మాట్లాడుతూ పుస్తకాలను చదవడం వలన జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. గ్రంథాలయ వారోత్సవాలు వారం రోజులపాటు జరుగుతాయని విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు, మ్యూజికల్ చైర్స్, వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేస్తామన్నారు. కార్యక్రమంలో భానుప్రకాష్, కృష్ణ పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం : జెసి

ప్రజా సమస్యలు వింటున్న జెసి, ఎమ్మెల్యే

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

సమస్యల పరిష్కారానికే మండల స్థాయి స్పందన కార్యక్రమాలను ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌లు పేర్కొన్నారు.శుక్రవారం లక్కిరెడ్డిపల్లె లోని ఎంపిడిఒ కార్యాలయం ఆవరణంలో జగనన్నకు చెపుదాం మండల స్థాయి స్పందన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్నకు చెపుదాం కార్యక్రమం నియోజక వర్గంలో మూడు మండలాలలో పూర్తయిందన్నారు. ప్రభుత్వం చుక్కల భూములకు హక్కులను కల్పిస్తోందన్నారు. అసైన్మెంట్ కమిటీల మొదటి విడత పూర్తి అయ్యిందని, రెండవ విడత కూడా త్వరలో ప్రారంభం అవుతుందన్నారు. ప్రభుత్వం సచివాలయాలు, వాలంటరీ వ్యవస్థలు తీసుకువచ్చి ప్రజల చెంతకే పాలనను తీసుకువచ్చారని, అక్కడా పరిష్కారం కానీ సమస్యలుపై మండల కేంద్రంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌ల సమక్షంలో జరిగే జగనన్న కు చెపుదాం కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. వెలిగల్లు ప్రాజెక్ట్ నుంచి అధికారుల సహకారంతోనూ,సొంత డబ్బులు వెచ్చించి లక్కిరెడ్డిపల్లె మండలంలో చాలా చెరువులకు నీరు అందుతోందన్నారు. దొర్రిచెరువుకు కూడా నీరు అందుతోందన్నారు. వీటి వల్ల కొంతమేర తాగునీటి ఇబ్బందులు తీరాయన్నారు. వర్షాభావ పరిస్థితులు వల్ల కరవు పరిస్థితులు ఏర్పడ్డాయని, పంటలు దెబ్బతిన్నాయని ఇన్ ఫుట్ సబ్సిడీ పంట నష్ట పరిహారం అందేలా చూడాలని వ్యవసాయ శాఖాధి. కారులుకు శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. అనంతరం జెసి మాట్లాడుతూ సమ స్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం జగనన్నకు చెబు దామనే కార్యక్రమాన్ని చేపడుతుందని, లక్కిరెడ్డిపల్లెలో రైతుల భూముల సమస్యలు ఉన్నట్లు తన వద్దకు వచ్చిందని మరొక రోజు ప్రత్యేకంగా లక్కిరెండ్డిపల్లిలో క్యాంపు ఏర్పాటు చేసి రైతుల సమస్యలపై పరిష్కారానికి చరో చూపేందుకు తాను అందుబాటులో ఉంటానని అన్నారు. కార్యక్ర మంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా, మండల స్థాయి అధికారులు, సచి వాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు 50 రోజులు అదనపు పని

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలంలో అమలవుతున్న గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలకు వంద రోజులతో పాటు అదనంగా మరో 50 రోజులు పని కల్పిస్తున్నట్లు ఎపిడి మధుబాబు తెలిపారు. శుక్రవారం వేణుమాకులపల్లి పంచాయతీ మిట్టమానుపల్లిలో కూలీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. కరువు మండలం కావడంతో కూలీలకు అదనంగా రైతు భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. కూలీలు తమకు అవసరమైన పనులు గుర్తించి పనులు ప్రారంభించుకోవచ్చు అన్నారు. రైతులకు ఉపయోగకరంగా ఉండే పనులకు అధిక ప్రాధాన్యత కల్పించనున్నట్లు తెలిపారు. సెరికల్చర్, హార్టికల్చర్ పండ్ల తోటల పెంపకానికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. కూలీలు కోరిన వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్‌లు, టెక్నికల్ అసిస్టెంట్లు వారికి పనులు కల్పించాలని ఆదేశించారు. పనులు పూర్తయిన వెంటనే కొలతలు తీసి వారికి సకాలంలో బిల్లులు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ అవకాశాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో ఎపి అంజనప్ప, ఉపాధి ఇంజినీర్ రామన్న, నాగార్జున, సరళకుమారి పాల్గొన్నారు.

కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జాకీర్‌హుస్సేన్ పేర్కొన్నారు. శుక్రవారం లక్కిరెడ్డిపల్లి లోని ఎస్‌సి బాలుర, బాలికల వసతి గృహాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మెను ప్రకారం పిల్లలకు ఆహారం అందించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సమరూపదుస్తులు, విద్యాసామగ్రి పాఠ్యపుస్తకాలన్నీ అందించారా లేదా అని వార్డెన్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు పరిశుభ్రంగా పాటించాలని ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యను అభ్యసించవచ్చని అన్నారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని పదవ తరగతి విద్యార్థులకు ట్యూటర్ల ద్వారా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వార్డెన్లు శ్రీనివాస్, రమేష్ సావిత్రి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-ములకలచెరువు

సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండలంలోని దేవులచెరువు, వేపురికోటలో, బురకాయలకోట పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలని, పరిసరాలు పరి శుభ్రత పాటించాలని సూచించారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు ఎక్కువ రోజులు నిలువ లేకుండా చూసుకోవాలని, మంచి నీటి డ్రమ్ములు, పాత్రలపై మూతలు పెట్టాలని, దోమలు వృద్ధి నివారించాలన్నారు. డెంగీ, మలేరియా జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. ఇంటింటా దోమల లార్వా సర్వే చేయడం, దోమల లార్వా దశలోనే నాశనం చేయడంపైన అవగాహన కల్పించారు. వారానికి ఒకరోజు శుక్రవారం డ్రైడే పాటించాలని వివరించారు. ఎలాంటి జ్వరాలు ఉన్న సమీప ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వైద్యం చేయించుకోవాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే కాలం కావడంతో ప్రజలు జాగ్రత్త చర్యలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమనివారణకు వైద్యసిబ్బంది సూచించిన జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ ప్రవీణ్‌కుమార్, పద్మ పాల్గొన్నారు.

దోమల నివారణపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

వంట సామగ్రిని అందిస్తున్న ఎంఇఒ, సర్పంచ్

జగనన్న గోరుముద్ద విద్యార్థులకు వరం

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న జగనన్న గోరుముద్ద పథకం విద్యార్థులకు వరంలాంటిందని ఎంఇఒ-2 నారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని దిగువ మాచిరెడ్డిగారిపల్లె, రాచవేటివారిపల్లె పాఠశాలలో ప్రభుత్వం మంజూరు చేసిన మధ్యాహ్న భోజనపథక వంటసామగ్రిని సర్పంచు సుబ్రమణ్యంతో కలసి పాఠశాల హెచ్‌ఎంలు భాస్కర్ రెడ్డి, జయరామిరెడ్డిలకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న గోరు ముద్ద పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందు తుందన్నారు. ప్రతిరోజు నిర్దేశించిన మెనూ ప్రకారం మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలోని సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యా ర్థులు బాగా చదువుకోవాలన్నారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చి, పాఠశాలల బలోపేతానికి విద్యార్థుల తల్లిదండ్రులు సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో పిఎంసి చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, ఉపాధ్యాయురాలు పాపులమ్మ పాల్గొన్నారు.

అబ్దుల్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపల్, డైరెక్టర్

తేక్వాండోలో అబ్దుల్‌కు గోల్డ్‌మెడల్

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

పట్టణంలోని ఎస్‌వి జూనియర్ కళాశాలకు చెందిన ఎస్.అబ్దుల్ రాష్ట్రస్థాయి తేక్వాండో పోటీలలో గోల్డ్‌మెడల్ సాధించాడని కళాశాల ప్రిన్సిపల్ ఎస్‌ఎన్ శ్రీనివాసులు, డైరెక్టర్ ఎస్.వసుంధర తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోడూరు మండ లంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అండర్-19 రాష్ట్రస్థాయి తేక్వాండో పోటీలు నిర్వహించారని అన్నారు. ఈ పోటీలలో సిఇసి చదువుతున్న విద్యార్థి ఎస్.అబ్దుల్ పాల్గొని గోల్డ్ మెడల్ సాధించాడని, ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని వారు తెలిపారు. బంగారు పతకం సాధించిన విద్యార్థిని ప్రిన్సిపల్, డైరెక్టర్లు, కోచ్ ఎస్.మౌలా విద్యార్థులు అభినందించారు.

మాలమహానాడు సభకు తరలిరండి

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

మాలమహానాడు విజయోత్సవ మహాసభను విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా జాయింట్ సెక్రెటరీ వీరనాల మాణిక్యం పేర్కొన్నారు. మండలంలోని రాచ వేటివారిపల్లె పంచాయతీలో మాలమహానాడు విజయోత్సవ మహాసభ ప్రచార పత్రికలను ఆవిష్కరించారు. మాల మహానాడు స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 19వ తేదీన మదనపల్లె పట్టణంలోని జెసిఎం కమ్యూనిటీ హాల్లో విజయోత్సవ మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న దళిత వర్గాలు ఈ సభకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థిని అభినందిస్తున్న రామస్వామిరెడ్డి

పాఠశాలకు మైక్‌సెట్ వితరణ

ప్రజాశక్తి-సుండుపల్లి

మండలంలోని బైరాగుట్ట సమీపంలో ఉన్న కస్తూర్బా పాఠశాలకు వైసిపి మండలాధ్యక్షుడు రామస్వామిరెడ్డి తన సొంత నిధులతో మైక్‌సెట్‌ను అందించారని కళాశాల అధ్యాపకులు తెలిపారు. ఈ సందర్భంగా రామస్వామిరెడ్డి మాట్లాడుతూ సుండుపల్లెలో డ్రాప్‌అవుట్ పిల్లల కోసం ఏర్పాటు చేసిన కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులు బాగుచదువుకొని మంచిమార్కులు సాధిస్తున్నారని అభినందించారు. గతంలో పదవ తరగతి వరకు మాత్రమే ఉండేదని, ఇప్పుడు ఇంటర్మీడియట్ వరకు పెంచడం వల్ల పేద విద్యార్థులకు ఉన్నతమైన విద్య అందుతుందని ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఉదయం ప్రార్థన సమయంలో మైక్‌సెట్ అవసరమని కోరగా విద్యార్థులకు సౌకర్యవంతంగా మైక్‌సెట్‌ను అందించినట్లు తెలిపారు. పాఠశాలలో విద్యార్థులు దినదినాభివృద్ధి చెందుతున్నారని విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతుందన్నారు. విద్యార్థులు బాగుచదువుకొని జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు.

పరిశ్రమల స్థాపనతోనే జిల్లా అభివృద్ధి : గిరీష

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలో పరిశ్రమలు స్థాపించి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ గిరీష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు 17వ జిల్లా పరిశ్రమల ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనతోనే జిల్లా అభివృద్ధి చెందుతుందని జిల్లాలో నూతన పరిశ్రమలు స్థాపించేందుకు అధికారులు పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నూతన పరిశ్రమలు స్థాపించేందుకు అనుమతులకు సంబంధించి ఇప్పటి వరకు 1607దరఖాస్తులు వచ్చాయని ఇందులో 1548 ధరఖాస్తులకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందన్నారు. గడువులోపల పరిష్కరించాల్సిన అర్జీలు 10 ఉన్నాయని వీటిని వెంటనే క్లియర్ చేయాలన్నారు. వైఎస్‌ఆర్ జగనన్న బడుగు వికాసం కింద ఆరు యూనిట్లకు పెట్టుబడి రాయితీకి సంబంధించి రూ.3817822లు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా నూతన పారిశ్రామిక విధానం 2023-27 నాలుగు సంవత్సరాలకు గాను విధి విధానాలు తప్పక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను తెలిపారు. జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు నెలకు ఒకటి చొప్పున 17 ఇండస్ట్రీస్ అండ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎపిఐఐసి డిప్యూటీ జోనల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా ట్రాన్స్‌ఫోర్ట్ అధికారి దినేష్ చంద్ర, డిపిఒ ధనలక్ష్మి, వాణిజ్య పన్నులశాఖ అధికారి నారాయణరెడ్డి, ఎపిఎస్‌ఎఫ్‌సి నాగభూషణం పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష